విలేకరులు కావలెను

తేజ దినపత్రికకు

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని

సైదాపూర్,ధర్మారం, మల్యాల, కొడిమ్యాల, బోయినపల్లి , చిరుమామిడి, సుల్తానాబాద్,

వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని..

ములుగు, మంగపేట, భద్రాచలం, వైరా, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, వరంగల్, మహబూబాద్, పరకాల మండలాలకు విలేకరులు కావలెను

సెల్ 90006 88122

తెలంగాణ తేజ

ప్రాంతీయం

కరీంనగర్ ○ వరంగల్ ○ నిజామాబాద్ ○ ఆదిలాబాద్ ○ ఖమ్మం ○ మెదక్ ○ మహబూబ్‌నగర్ ○ నల్లగొండ

ఆదివారం 24-11-2024 పేజీలు : 8

Follow :www.telanganateja.com

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**దెయ్యాలు వేదాలు వల్లించినట్లు బిజెపి బిఆర్ఎస్ నాయకుల మాటలు**

**అంతటా జెండా పండగ.. ప్రజా పాలన సంబరాలు**

**బిఆర్ఎస్ అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు**

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తున్నారు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**తెలంగాణ తేజ న్యూస్ (కరీంనగర్ సిటీ)**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ప్రియతమ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు నగరంలోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నెలకు 60 లక్షల మంది మహిళలు కరీంనగర్ జిల్లాలో ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఉచిత విద్యుత్ ద్వారా అక్టోబర్ నెల వరకు ఒక లక్షా యాభై ఆరు వేల విద్యుత్ కనెక్షన్ల లబ్ధిదారులకు ఆరు కోట్ల పైచిలుకు సబ్సిడీని ప్రభుత్వం డిస్కంలకు ఉచిత విద్యుత్ కోసం అందించిందన్నారు. 500 రూపాయలకే మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండరును అందిస్తున్నామని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరిగిందని అంతేగాక కార్పొరేట్ ఆస్పత్రులకు బకాయిలు చెల్లించనందువల్ల పేద మధ్యతగతి ప్రజలు కార్పొరేట్ వైద్యం కోసం విలవిలలాడారని ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు లక్షలున్న పరిమితిని పది లక్షలకు పెంచి కార్పొరేట్ హాస్పిటలకు ఆరోగ్యశ్రీ బిల్లులను నిత్యం చెల్లిస్తుండడంతో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా పొందగలుగుతున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను పేద, మధ్యతరగతి ప్రజల కోసం కేటాయించబోతుందన్నారు. రెండుసార్లు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఒకే చోట కలిసి చదువుకునే విధంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందిని, గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సంకల్పంతో ఇటీవలే 40 శాతం డైట్ మెస్ ఛార్జీలను పెంచి విద్యార్థులకు అండగా నిలిచిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు గురుకులాల విద్యార్థుల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చాక ప్రభుత్వ ఉద్యోగాలు రాసే అభ్యర్థులకు వయస్సు పరిమితిని కూడా పెంచిందని గుర్తు చేశారు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు ప్రభుత్వ ఉద్యోగులకు నెల గడిచినా జీతం రాక ఇబ్బందుల పాలు గురి చేసినటువంటి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతినెల మొదటి తారీఖు జీతం పడేట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 7లక్షల కోట్ల అప్పుల అప్పాలు చేసి తెలంగాణ రాష్ట్ర జిడిపిని ఆర్థిక వ్యవస్థను నాశనం చేసినప్పటికీ ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు వచ్చేట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. ఒకేసారి 18 వేల కోట్ల రుణమాఫీ చేసే రైతులను రాష్ట్రంలో ఆదుకుంది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని కరీంనగర్ జిల్లాలో 71వేల16వందల మందికి రైతు రుణమాఫీ జరిగిందన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సన్నపు వరి ధాన్యానికి 7కోట్ల 90లక్షల రూపాయల బోనస్ ను రైతుల ఖాతాలకు జమ చేశామన్నారు.మద్దతు ధర 216 కోట్ల 25 లక్షల రూపాయలు ఇప్పటివరకు రైతుల ఖాతాలో జమ చేసిందని, గతంలో తాలు తప్ప తరుగు పేరుతో దోచుకున్నారని 40 కిలోల బస్తాకు అదనంగా 5నుంచి 6కిలోలు తూకం వేశారని 40 కిలోలతో పాటు గన్ని సంచి బరువు మాత్రమే తూకం వేసి రైతుకు న్యాయం చేశామన్నారు. రైతులను మహిళలను అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. రాత్రనగా, పగలనకా ప్రజా సంక్షేమం కోసం పాటుపడి పని చేస్తుంటే, కంటగింపుతో అధికారం కోల్పోయిన బాధతో హరీష్ రావు,కేటీరామారావు,గంగుల కమలాకర్,కౌశిక్ రెడ్డి డ్రామాలను ప్రజలు చీదరించుకుంటున్నారని కేవలం సోషల్ మీడియాలో క్రియేటివిటీ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు మాత్రమే వీరి డ్రామా కంపెనీ పని చేస్తుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిపట్ల సంతోషంగా ఉన్నారని చెప్పారు.ఇటువంటి దగుల్బాజీ బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కరీంనగర్లో పది రూపాయల పనికి వంద రూపాయలు ప్రజా ధనాన్ని లూటీ చేసిన నాయకులూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేబుల్ బ్రిడ్జి



డైనమిక్ లైటింగ్ సిస్టం కోసం ఆరున్నర కోట్లు ఖర్చుపెట్టి, చౌరస్తాల సుందరీకరణ పేరుతో, ఇష్టానుసారంగా అంచనా వ్యయం పెంచేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం సబండ వర్గాల సుఖశాంతుల కోసం అహర్నిశలు కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సబ్బండ వర్గాల ప్రజలు ఉండాలని వారందరి సమక్షంలో కాంగ్రెస్ జెండా పండుగను గర్వంగా నిర్వహిస్తామన్నారు.బిజెపి కేవలం కౌంటర్ ప్రకటనలిచ్చుడు తప్ప కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క పని చేయని అసమర్థ పార్టీ అని అన్నారు. బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి గా ఉండి కూడా కరీంనగర్ కు ఏమీ చేయలేక పోతున్నారని ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని నరేందర్ రెడ్డి హితవు పలికారు.ఈ విలేఖరుల సమావేశంలో సమద్ నవాబ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దండి రవీందర్, పోరండ్ల రమేష్,షబానా మహమ్మద్,రజితా రెడ్డి,మేకల నర్సయ్య,జీడి రమేష్,నెల్లి నరేష్,పెద్దిగారి తిరుపతి,లయక్,సలీం,ముల్కల కవిత, యనమల మంజుల,ఊరడి లత,అస్తపురం తిరుమల, మహా లక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా

# రామగుండం ట్రాఫిక్ ఎసిపికి ప్రశంసాపత్రం

**తెలంగాణ తేజ (నవంబర్ -23 పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :)** రామగుండము ట్రాఫిక్ ఎ సి పి జె నరశింహులు పరకాల పోలీస్ స్టేషన్ లో సిఐగా పని చేస్తున్నప్పుడు అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి అట్టి కేసు దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేయగా సాక్షుల విచారణ అనంతరం మేజిస్ట్రేట్ నిందితుడికి 10 సంవత్సారాలు కఠిన కారాగార జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమానా విదించడమైనది. ఛార్జ్ షీట్ ఫైల్ చేయుటలో మరియు నిందితుడికి శిక్ష పడేటట్లు ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామగుండం ట్రాఫిక్ ఎసిపి జె నరశింహులును తెలంగాణ రాష్ట్ర డి జి పి డాక్టర్ జితేందర్ ఐ పి ఎస్ అభినందిస్తు ప్రశంసా పత్రం అందజేయడం జరిగినది.



## గంజాయి సాగు చేసిన

# వ్యక్తికి జైలు

**సంగారెడ్డి,నవంబర్23:** పంటతోపాటు పంట చేనులో గంజాయి మొక్కలు సాగిస్తే లక్షల లాభం గడించవచ్చునని భావించిన వ్యక్తికి సంగారెడ్డిలో ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 25000 జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోని గ్రామంలో మంగలి వెంకటేశం అనే వ్యక్తి గంజాయి సాగు చేశాడు. 2018 నవంబర్ 6న ఎక్సైజ్ సీఐ మధుబాబు సిబ్బందితో దాడి చేసి 36 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు చేసిన వ్యక్తిపై నమోదు చేసిన కేసు శనివారం సంగారెడ్డి జిల్లాలోని ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి జయంతి గంజాయి సాగు వెంకటేశ్వర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 25000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. గంజాయి సాగు చేసిన వ్యక్తికి శిక్ష పడడానికి అన్ని రకాల చర్యలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ మధుబాబు తో పాటు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి. కమలహాసన్ రెడ్డి, హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ కే ఏ బి శాస్త్రి, అభినందించారు.

# అబద్దాల ప్రచారంలో పోటీపడుతున్న కెటిఆర్,హరీష్

**ఘాటు విమర్శలు చేసిన ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుసాయి**

**హైదరాబాద్,నవంబర్23:** మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు అబద్దాలు చెప్పడంలో పోటీ పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుసాయి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణకు అవార్డు వస్తే మాజీ సీఎం కేసీఆర్ వల్లే అవార్డు వచ్చిందని కేటీఆర్ అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. దినం దినం కేటీఆర్ దిమాక్ చిన్నగా అవుతోందని విమర్శలు చేశారు. శనివారం)గాంధీభవన్‌లో మెట్టుసాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, తాగడం వల్లనో కానీ కేటీఆర్ పిచ్చోడిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అబద్దాల యూనివర్సిటీలో పట్టా పొందిన వ్యక్తి కేటీఆర్ అని దెప్పిపొడిచారు. దాచేసిన సత్యం అంటూ అసలు సత్యాన్ని కేటీఆర్ దాచేశారని ఆరోపించారు.కేటీఆర్ జీవితంలో ఒక్కరోజైనా అబద్దాలు చెప్పకుండా ఉంటాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ అబద్దాల రికార్డు బ్రేక్ చేసేందుకు కేటీఆర్ కష్టపడుతున్నారని అన్నారు. కేటీఆర్ మెదడుకు చిల్లు పడితే తమ ప్రభుత్వం తరపున వైద్యం చేయిస్తామని అన్నారు. కేటీఆర్ మాటలకు మత్స్యకారులు నవ్వుతున్నారని విమర్శించారు. తమ హయాంలో చేసిన పనిని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే అది తమ ఘనత అంటూ కేటీఆర్ చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇందిరా మహిళా శక్తికి అవార్డు వచ్చింది. అది ఎవరిదో కేటీఆర్ చెప్పాలని అన్నారు. రేవంత్ ప్రత్యేక శ్రద్ధతో మహిళాభివృద్ధికి పథకం తీసుకువస్తే ఆ క్రెడిట్ మీరు తీసుకుంటారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళలకు ఇచ్చిన సబ్సిడీని తాము పెంచామని గుర్తుచేశారు. 32 మొబైల్ ఫిష్ క్యాంటీన్లు ప్రారంభించామని గుర్తుచేశారు. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచేందుకు తీసుకున్న నిర్ణయాలకు తమకు అవార్డు వచ్చిందని తెలిపారు. బీమా పథకం ద్వారా 4 లక్షల 16 మంది సభ్యుల జీవితాలు కాపాడేందుకు రూ.139 కోట్లు ప్రీమియం చెల్లించినందుకు అవార్డు వచ్చిందని మెట్టుసాయి పేర్కొన్నారు.

# పత్తి కొనుగోళ్లపై అనవసర రాద్ధాంతం

**హైదరాబాద్,నవంబర్23:** పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సమస్య లేదని, బీఆర్ఎస్ కావాలనే రాద్ధాంతం చేస్తోందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి అన్నారు. ఖమ్మంలో హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేశాడని ్ర÷ర్?అయ్యారు. గాంధీ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ 'అధికారం దక్కించుకోవాలనే అసహనంతో హరీశ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. పత్తిని ఉదయం 8 గంటలకు ఎందుకు కొనుగోలు చేయలేదని అంటుండు...8 గంటలకు ఎక్కడైనా కొనుగోలు చేస్తరా? ఇప్పటికే 3,66,140 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. వారం నుంచి రైతుల ఖాతాల్లో బోనస్ పడుతుంది. ఏనుముల రేవంత్ అంటే ఎగ్గొట్టే రేవంత్ అంటుండు.కానీ ఏనుముల అంటే ఎస్యూరెన్సు రేవంత్ రెడ్డి. భట్టి అంటేనే బ్రాండ్ అని హరీశ్ రావు గుర్తు పెట్టుకోవాలి' అని సూచించారు.

# రైతులకు అవగాహన కలిగించేలా సదస్సు

**- రైతులంతా తరలి వచ్చేలా చూడాలి - మహబూబ్‌నగర్ సదస్సుపై సిఎం సమీక్ష**

**హైదరాబాద్,నవంబర్23**
రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్‌నగర్లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్ నగర్ లో జరుగనున్న రైతు సదస్సు పైన ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.వ్యవసా యంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు.యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగ పడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీ ఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు.. అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని చోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగ లేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివేదికను అందించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణం

**నిమ్స్‌లో గిరిజన విద్యార్థికి కవిత పరామర్శ**

**హైదరాబాద్,నవంబర్23:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలల పరిస్థితిపై సమీక్షించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ, ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 11 నెలల్లోనే 42 మంది విద్యార్థులు మృతి చెందడం బాధాకరమన్నారు. శైలజ పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ (ఐనాబ్గీ÷జీ ఇబతలిజీస)ఆరోపించారు. కుమ్రంభీం అసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కలుషితాహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజను పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాగా చదువుకొని తన భవిష్యత్తు తీర్చి దిద్దుకుదామని ఎన్నో కలలు కన్న అభం శుభం తెలియని అమ్మాయి ఫుడ్ పాయిజన్‌తో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడటం విచారకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలని మండిపడ్డారు. హాస్టళ్లలో పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అంతేకాదు టీచర్లు కావాలంటూ విద్యార్థులు రో÷-డడెక్కినా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. శైలజకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

## ముమ్మరంగా కులగణన సర్వే

**హైదరాబాద్,నవంబర్23:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1,16,41,017 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు 1,01,40,767 నివాసాలలో సర్వే పూర్తి చేసి 87.1 శాతం సాధించింది.

# రోడ్డు ప్రమాదంలో ల్యాబ్ అసిస్టెంట్ రమేష్ మృతి



**తేజ న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 22**
పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద విద్య నగర్ కు చెందిన హెల్త్(ల్యాబ్) అసిస్టెంట్ వకులాభరణం రమేష్ (52) శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్ గత కొన్ని ఏళ్లుగా పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి హాస్పటల్లో ల్యాబ్ అసిస్టెంట్గా సేవలందించగా,ప్రస్తుతం ఎల్కతుర్తి మండలంలో హెల్త్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నారు. విధులు ముగించుకొని విద్యనగర్ లోని తన నివాసానికి వెళ్తుండగా అన్నపూర్ణ టాకీస్ రోడ్డు దాటుతుండగా సైదాపూర్ క్రాస్ రోడ్డు వైపు వెళ్తున్న క్రమంలో భూపాలపల్లికి చెందిన కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి రమేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో క్రాస్ రోడ్ లోని పండ్ల బండ్ల వెనుక డ్రైనేజీలో ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు%ా% రమేష్ కు గత ఐదేళ్ల క్రితమే భార్య మృతి చెందగా పెళ్లీడుకు ఎదిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రజలతో మమేకమై అంకితభావంతో కొన్నేళ్ల క్రితం ల్యాబ్ అసిస్టెంట్ గా సేవలందించిన రమేష్ ప్రభుత్వ వైద్యశాఖలో హెల్త్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబం చక్కదిద్దుకుంటున్న క్రమంలో ఆకస్మికంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని మిత్రులు, బంధువు లలో తీవ్ర విషాదం నెలకొంది.

## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**తెలంగాణ తేజ**
**వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024**
చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు..గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపం టలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు..

## క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ బహూకరించిన దాన తిరుపతి




**తెలంగాణ తేజ**
**వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024**
వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపేట గ్రామంలో కబడ్డీ, క్రికెట్ క్రీడాకారులకు దాన తిరుపతి స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులకు క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అనంతరం క్రీడాకారులు టీ షర్ట్స్ స్పాన్సర్ చేసినందుకు దాన తిరుపతికి ధన్యవాదాలు తెలిపారు.

## బోయినిపల్లి మండల ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత

**ప్రభుత్వ భూముల సమాచారం, సర్వే నెంబర్ల వివరాలు అందివ్వండి**



**తెలంగాణ తేజా**
**వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024**
బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వానికి సంబంధించిన భూముల వివరాలు, వాటి సర్వే నెంబర్లు ఎంత భూమి వుంది. భూమి లేనిపేద ప్రజల ఇళ్ల స్థలాల కై సమాచారం ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ వినతి పత్రం అందించారు..

## మహారాష్ట్రలో మహాయుతి కూటమి విజయంతో చౌటుప్పల్ విజయోత్సవ ర్యాలీ



**తేజ, (చౌటుప్పల్ నవంబర్ 23)**
మహారాష్ట్ర లోని 288 అసెంబ్లీ స్థానాలున్న శాసనసభకు ఈనెల 20న ఒకే విడతలో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల సంఘం శనివారం విడుదల చేసిన ఫలితాలలో మహాయుతి కూటమి (బిజెపి మిత్రపక్షం ) 227 స్థానాలలో గెలిచి భారీ విజయం సాధించడంతో చౌటుప్పల్ లోని భారతీయ జనతా పార్టీ నాయకులు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై విజయోత్సవ ర్యాలీ ని నిర్వహించారు. బాణసంచ కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని దేశానికి బిజెపి పార్టీ నే శ్రీరామరక్ష అని మహారాష్ట్రలో మహాయుతి కూటమికి ప్రజలు పట్టం కట్టినందు కు మహారాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన ఫలితం లేదని తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం పై శ్రద్ధ చూపాలని అన్నారు. మహాయుతి కూటమిలో బిజెపి 130 స్థానాలు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ దూడల భిక్షం, రమణగోని శంకర్, మండల, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకాని మల్లేష్ యాదవ్ ,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఉడుగు వెంకటేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, మునగాల కృష్ణ, దాసోజు భిక్షమాచారి, కడారి ఐలయ్య, పబ్బు వంశీ, లింగస్వామి, దామోదర్ రెడ్డి, ఉబ్బు బుచ్చయ్య, బాతరాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రూ17.14 కోట్లతో మానకొండూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తేజ,(తిమ్మాపూర్ నవంబర్ 23):-**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం (ఎంజీఎన్ ఆర్ఈజీ) కింద 17.14 కోట్ల రూపాయల అంచనాలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.మానకొండూర్ మండలానికి 3.02 కోట్ల రూపాయలు ,శంకరపట్నం మండలానికి 3 కోట్లు, తిమ్మాపూర్ మండలానికి మూడు కోట్లు, గన్నేరువరం మండలానికి 2.21 కోట్లు, బెజ్జంకి మండలానికి 2.87 కోట్లు, ఇల్లంతకుంట మండలానికి 3.04 కోట్ల రూపాయల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే వివరించారు. పాలనాపరమైన అనుమతులు మంజూరు కాగానే ఆయా మండలాల్లో పనులను వచ్చే వారంలో చేపడతామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. అంతేకాకుండా రవాణా సౌకర్యాలు మెరుగుపర్చడం కోసం గ్రామాల్లో అంతర్గతంగా సీసీ రోడ్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు.

# నవంబర్ 26న తిమ్మాపూర్ మండల అఖిల పక్షాల సమావేశం

**తప్పకుండా హాజరుకావాలని నాయకులకు విన్నపం**

**తేజ ,(తిమ్మాపూర్ నవంబర్ 23):-**



ఈనెల 26 న తిమ్మాపూర్ మండలం లోని అన్నీ పార్టీలకు సంబందించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం నాటి సమావేశం లో సమన్వయ కమిటీ నాయకులు తీర్మానం చేసారు. తిమ్మాపూర్ మండల పోలీస్ స్టేషన్ పక్కన ఉన్నటువంటి బస్ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన బాబా సాహెబ్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్న ముసుగులను తొలగించాలని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుటకు మహాత్మానగర్ లోని తాపాల నృసింహస్వామి ఆలయ ఆవరణలో వివిధ పార్టీలకు సంబందించిన అధ్యక్షులతో, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.మహనీయులపై ఉన్నటువంటి ముసుగుల తొలగింపు విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం విషయం లో ఐక్య కార్యాచరణ కమిటీ ని ఏర్పాటు చేసుకొని, ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ద్వారా కార్యాచరణ ను రూపొందించుకొనుటకు నవంబర్ 26 న తిమ్మాపూర్ లోని అంబేద్కర్ భవనం లో జరిగే ముఖ్యమైన సమావేశానికి అన్నీ పార్టీలకు సంబందించిన అధ్యక్షులు,ముఖ్య నాయకులు,ప్రజాసంఘాల నాయకులు,తాజా మాజీ ప్రతినిధులు,ప్రజాస్వామ్య వాదులు,మేదావులు తప్పకుండా హాజరు కావాలని సమన్వయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశం లో సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి మాతంగి శంకర్,బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వంతడుపుల సంపత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్,మాజీ సర్పంచ్ వద్లూరి శంకర్,సీపీఐ జిల్లా నాయకులు గంగిపెల్లి శంకర్,ఆత్మ కమిటీ మాజీ సభ్యులు పాశం అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఖమ్మం కృష్ణ,బిఆర్ఎస్ బోయిని తిరుపతి,నాయకులు సంగుపట్ల మల్లేశం,బీజేపీ నాయకులు ఎల్కపల్లి స్వామి, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమాద్,ఉప్పులేటి రాజు,మాతంగి రాజయ్య, అలవాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రామస్వామి గౌడ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**

దుబ్బాక మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలో మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి గౌడ్ కి వారం రోజుల క్రితం ఆపరేషన్ జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ లి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి పాల్గొనడం జరిగింది.

# పాముల బాధ నుండి మమ్ముల్ని కాపాడండి ( విద్యార్థుల గోస )



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 23**

.సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని గాలిపల్లి ఉన్నత పాటశాల మైదానంలో గత రెండు సంవత్సరాలుగా నర్సరీ నిర్వహిస్తున్నారు నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల చుట్టూ గడ్డి పెరిగి పాములు సంచారిస్తున్నయి పలుమార్లు క్లాస్ రూమ్ లోకి కూడ వచ్చాయి సాయంత్రం ఉదయం సమయంలో యువకులు వ్యాయామానికి వచ్చినపుడు కూడ పాములు దర్శనం ఇస్తున్నాయి కావున విద్యార్థులు పాఠశాలకు రావడానికి భయాందోళన చెందుతున్నారు దీనిపై గతంలో విద్యార్థుల భయం చూడలేక పాఠశాలకు విద్యార్థుల తల్లితండ్రులు ఈతరం యువజన సంఘం సభ్యులు వెళ్ళి చూడగా నర్సరీ చుట్టూ ఉన్న గడ్డి లో పాములు ఉండగా జిల్లా కలెక్టర్ ఎంపిడిఓ గ్రామ సెక్రెటరీ లకు నర్సరీ తొలగించాలని వ్రాత పూర్వకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది గత గాలిపల్లి గ్రామ సభలో కూడ తొలగించడానికి తీర్మానం చేయడం జరిగింది ఎన్ని చేసినా కూడ అధికారులు ఇట్టి విషయాని పెడ చెవిన పెట్టడం ఎంత వరకు మంచిదో వారికే తెలియాలి గ్రామ ప్రజలు లేనిది మండల అధికారులు గ్రామ అధికారులు ఎక్కడి నుంచి వచ్చారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల భాధలు పట్టించుకోని వారి అభిప్రాయాలను తీసుకోని అధికారులు ఎందుకని విద్యార్థులు ఈ పాఠశాల మానేస్తామని విద్యార్థులు తెలిపుచున్నారు గత 20 రోజుల క్రితం బిసి హాస్టల్ లో జరిగిన పాము కాటు సంఘటన మర్చిపోయారా అధికారుల పిల్లలు మా గాలిపల్లి పాఠశాలలో చదివితే వారికి పాములు కనబడితే తెలుస్తుంది పాముల భాధ భయం మళ్ళీ ఎదైన అవాంచనీయ సంఘటన జరిగితేనే మీకు చలనం వచ్చేలా వుంది నర్సరీ తొలగించని ఏడల తమ పిల్లలను పాఠశాలకు పంపమని తల్లి తండ్రులు అంటున్నారు ఇకనైనా విద్యార్థుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామస్థుల అభిప్రాయ సూచనల మేరకు తక్షణమే నర్సరీ పనులు నిలిపి వేయాలని గ్రామస్థులు ఈతరం యువజన సంఘం సభ్యులు విద్యార్థుల తల్లదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు

# ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ అల్లిపూర్













**తెలంగాణ తేజ రాయికల్ రూరల్.రాయికల్ .నవంబర్ 23. రాయికల్.మండలం**

అల్లీపూర్ గ్రామంలో నవంబర్ 23 మరియు 24 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను సుతారి తిరుపతిరెడ్డి నిర్వహించారు ఈ పోటీలకు 27 జట్లు తలపడ్డాయి ఈ పోటీలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ భోగ శ్రావణి మాట్లాడుతూ యువత క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ఆడటం వల్ల స్నేహభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు వాలీబాల్ ఆర్గనైజర్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆటలు ఆడటం వల్ల భవిష్యత్తులో అనేక ఉపయోగాలు ఉండే అవకాశం ఉంటుందని అలాగే స్నేహ భావాన్ని కూడా పెంపొందించుకునే అవకాశం ఉంటుందని క్రీడలు నిర్వహి ంచడం చాలా సంతోషంగా ఉందని తిరుపతిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,ఎంపీటీసీ మోర విజయలక్ష్మి వెంకటేష్, ఫాక్స్ చైర్మన్ రాజలింగం, మండల కోఆప్షన్ మెంబర్ ఎంఎం ముఖీద్ , జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉమ్మడి వాలీబాల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వేల్పుల ప్రవీణ్, జాన గోపి, అంగడి పరమేశ్వర్ గొడ్డన్ల రాజగోపాల్, మాల్యాపు మురళి, పచ్చదాల శివ ,వేముల సతీష్,బర్ల లవన్, మోహిద్, సింగిడి సురేష్ లోకిని రాజేందర్, బత్తుల దేవి,బోగ నరసయ్య,ఇంగ్లీష్ రమేష్ అల్లీపూర్ ఉన్నత పాఠశాల పిడి కృష్ణ ప్రసాద్, పిడీలు లక్ష్మి రాం నాయక్, విశ్వ ప్రసాద్,లక్ష్మణ్, ప్రతాప్,శ్యాంసుందర్, అరుణ్, అజయ్, రాము,అనుప్ రెడ్డి క్రీడాకారులు గ్రామస్తులు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## అయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024



వేములవాడ పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి జనవరి 5వ తేదీ వరకు జరిగే అన్నదాన కార్యక్రమంలో శనివారం రోజున ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. భక్తి భావం పెంపొందించేలాగా స్వాములు కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. అలాగే ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరు బాగుండాలని కోరుకున్నారు

## ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024

వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామానికి చెందిన జి.మంజుల అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారు.. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రియాంక గాంధీ గెలుపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

సింగరేణి తెలంగాణ తేజ



వాయనాడ్ లో ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీ తో గెలవడం తో పాటు జార?ండ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి నందుకు గాను సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ జారండ్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల ఇంచార్జి గా ఉండి పార్టీ గెలుపునకు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసిన జార?ండ్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. జార?ండ్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో బిజెపి పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతుందని ఆయన చెప్పారు. వాయనాడ్ లో ప్రియాంక గాంధీని ప్రజలు అత్యధిక మెజారిటీ తో గెలిపించడంతో ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సొసైటీ డైరెక్టర్ ఐలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ, గౌడ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, వాణిజ్య ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, మాజీ మండల కో ఆప్షన్ హనీఫ్, మైనార్టీ నాయకులు యాకూబ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ పాషా, భీముడు నాయక్, రామారావు, సంషుద్దీన్, బోడ సెత్రం, రఫీ తదితరులు పాల్గొన్నారు..

# కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో డబ్బులు దోచుకున్న సైబర్‌నేరస్తుడు

**- సైబర్ నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న - కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది**

కరీంనగర్ క్రైమ్ తేజ :



కరీంనగర్ జిల్లాలో నివసిస్తున్నటువంటి బాధితురాలికి కస్టమ్స్ డిపార్ట్మెంట్ పేరుతో ఫోన్ రావడం జరిగింది. మీ యొక్క పేరుపైన ఇందిరాగాంధీ ఎయిర్పోర్టులో పార్సల్ రావడం జరిగింది. అందులో చాలా రకాల బ్యాంక్ ఎటిఎం కార్డ్స్ , డ్రగ్స్ మరియు పాస్పోర్ట్స్ దొరికాయి. మీరు వెంటనే ఢిల్లీ పోలీసులతో మాట్లాడాల్సిందిగా వారు కాన్ఫరెన్స్ కాల్ లో ఢిల్లీ పోలీస్ వారిని తీసుకొని రావడం జరిగింది. బాధితురాలు వారి యొక్క మాటలను నమ్మి వారికి,వారు చెప్పినటువంటి బ్యాంక్ అకౌంట్లో రెండు దఫాలుగా దాదాపు ఇరవై ఒక్కటి లక్షల ఎనభై వేల రూపాయలను పంపించడం జరిగింది.నేరస్తులకు డబ్బులు పంపించే సమయంలో మోసం చేస్తున్నారని గుర్తించలేక పోయానని, ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించి వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ సెంటర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ కు పిటిషన్ రాగానే కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా విధులు నిర్వహిస్తున్నటువంటి డిఎస్పి నర్సింహారెడ్డి వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కేసు విచారించే సమయంలో నేరస్తుడు ఒరిస్సా రాష్ట్రానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బులను ట్రాన్స్ఫర్ చేశారని గుర్తించడం జరిగింది. డీఎస్పీ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ సిబ్బందితో కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ జిల్లాలో తలదాచుకున్న సదాన్సు శేఖర్ మహంతిని పట్టుకోని కరీంనగర్‌కు తీసుకొని వచ్చి రిమాండ్‌కు తరలించడం జరిగింది.నేరస్తుడిని పట్టుకొని విచారించగా వారు భువనేశ్వర్‌లో వ్యాపారం చేస్తున్నట్లు నటించి పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి ఆర్వలే అప్లియన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు పైన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం జరిగిందని , ఈ యొక్క బ్యాంక్ అకౌంట్‌కు తన అన్న అయినటువంటి సర్వేశ్వర్ మహంతి తో కలిసి బ్యాంక్ అకౌంట్‌ను ఓపెన్ చేయడం జరిగిందని తెలిపాడు. బాధితులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ నంబర్ చెప్పడం ద్వారా వారు డబ్బులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ కు పంపించేవారని విచారణలో తెలిపారు.ప్రస్తుతం ఇతని అన్న అయినటువంటి సర్వేశ్వర మహంతి ఢిల్లీ పోలీసు లో ఆధీనంలో ఉన్నాడని, ఢిల్లీ రాష్ట్రంలో కూడా కేసులు ఉండటం వల్ల వారు రిమాండ్ నిమిత్తం తీసుకుని పోయారని పోలీసులకు దొరకకుండా ఉండేందుకు సుదాన్సు శేఖర్ తన యొక్క స్వస్థలంలో ఉండకుండా రకరకాల ప్రాంతాలకు వెళు న్నాడని విచారణలో వెల్లడించాడు..వీరు నేరం చేయడానికి ఉపయోగించినటువంటి పంజాబ్ నేషనల్ బ్యాంక్ అకౌంట్ పైన దాదాపు 24 కేసులు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మూడు జిల్లాలలో అదేవిధంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ,తమిళనాడు, బీహార్,హర్యానా, కర్ణాటక మరియు మహారాష్ట్రలో కూడా వీరి పైన కేసులు ఉన్నాయని పోలీస్ అధికారులు తెలిపారు..నేరస్థుడిని చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ మేడం మరియు కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ డిఎస్పి నర్సింహారెడ్డి అభినందించారు..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కస్టమ్స్ పేరుతో, ట్రై పేరుతో వస్తున్నటువంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉంటూ వారికి ఎలాంటి సమాచారాన్ని పంపివ్వకూడదని గుర్తు తెలియనటువంటి అప్లికేషన్ ఫైల్స్ ను డౌన్లోడ్ చేయొద్దని వాటిపైన క్లిక్ చేయవద్దని పోలీసు అధికారులు సూచనలు జారీ చేసారు..

# డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 05 గురికి జైలు శిక్ష, 19 మందికి జరిమానా

**వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ - మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు**

తెలంగాణ తేజ వేములవాడ టౌన్ 23 నవంబర్ 2024




వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 24 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందిలో ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన,ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష,1500 రూపాయల జరిమాన,19 మందికి ఒక్కక్కరికి 1500 రూపాయల జరిమాన విధిస్తు వేములవాడ %జీళీజవీ% మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి శనివారం రోజున తీర్పు వెల్లడించినట్లు టౌన్ సి.ఐ శనివారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ సి.ఐ ,ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుత ఒదని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని ,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- విద్యా బోధనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
- విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 23

ప్రభుత్వ పాఠశాలలో రెసిడెన్సి యల్ విద్యాలయాల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెంపుకు కృషి చేయాలనీ ఉపాధ్యా యులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు గంభీరావుపేట మండల కేంద్రం లోని కే.జీ. టు పీ.జీ మరియు దమ్మన్నపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ శని వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాల పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు వారి సందేహాలు నివృత్తి చేశారు పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్ ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు అనంతరం విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు అనంతరం కిచెన్ లోకి వెళ్లి కూరగాయలు పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు పలు కూరగాయలు పండ్ల నాణ్యత లను పరిశీలించారు ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు ఇక్కడ ప్రధానోపాధ్యాయులు టీచర్లు లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు

## మాస్టర్ ట్రెయినర్లకు శిక్షణ పూర్తి

**ఆన్లైన్లో డేటా ఎంట్రీ షురూ - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



(రాజన్న సిరిసిల్ల, తెలంగాణ తేజ) నవంబర్ -23

సమగ్ర ఇంటింటి కుటుంబ (సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల) సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన కుటుంబాల యొక్క సమాచారాన్ని కంప్యూటర్ ఆన్లైన్ సాఫ్ట్వేర్ లో నమోదు చేసేందుకు మాస్టర్ ట్రెనర్లకు శిక్షణ పూర్తి చేశామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని 28 మంది మాస్టర్ ట్రెనర్లకు సర్వేలో సేకరించిన డాటా ఆన్లైన్ లో నమోదు చేసే విధానం పై శనివారం అదనపు కలెక్టర్ జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మండలానికి ఇద్దరు అలాగే ప్రతి మున్సిపాలిటీకి నలుగురు చొప్పున మొత్తం 28 మంది మాస్టర్ ట్రెయినీలకు రాజన్న సిరిసిల్ల కేంద్రంలోశిక్షణ పూర్తి చేశామని వివరించారుఅనంతరం మాస్టర్ ట్రెనర్లు మండల కేంద్రాలు జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల్లో ఎంపిక చేసిన 480 మంది ఆపరేటర్లకు సర్వేలో భాగంగా సేకరించిన అంశాల డాటా ఎంట్రీ పై శిక్షణ ఇచ్చారని తెలిపారు శిక్షణ పొందిన ఆపరేటర్లు డాటా ఎంట్రీ శనివారం రోజు నుంచి జిల్లాలో ప్రారంభించారని వెల్లడించారు

## ముఖ్యమంత్రి సహాయనిధిCMRF చెక్కులను పంపిణీ

**దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిఅందజేశారుఅర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల మరియు పట్టణ కేంద్ర పరిధిలోని పరిధి లోని మున్సిపాలిటీకి చెందిన కారంపూరి వజ్రవ్వ, 22500/- దుద్దెడ రాజయ్య 60.000/- మండలం కంపే భాగ్య,28,500/- మెదునూరి మధవి 27,500/-అవధూత నాగరాజం 44000/-లబ్ధిదారులకు రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచి ంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగర రవి, ఆకుల దేవేందర్, మచ్చ శ్రీనివాస్, బంధువుల బాబురావు, పాతూరు వెంక టస్వామి గౌడ్, ఆకుల భరత్, చంద్రారెడ్డి కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెసు పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో

మెదక్ జిల్లా చేగుంట : అర్హులైన లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధి లోని బోనాల గ్రామనికి చెందిన మటం దశరథం లబ్ధిదారులకు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ మసుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్,పట్టణ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,దుబ్బాక యూత్



అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,అమర్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, పద్మ రెడ్డి,ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, ఎస్సి సెల్ అధ్యక్షులు నర్సిములుమండల ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్,సినియర్ నాయకులు మొజామిల్, మహేష్ బోనాల గ్రామ అధ్యక్షుడు పుల్లూరి రమేష్,వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్,రోడ్డు భద్రతా నియమాలను పటిద్దాం ప్రమాదాలను నివారిద్దాం

**జిల్లా కేంద్రంలో విద్యార్థుల చేత ట్రాఫిక్, రోడ్ భద్రత నియమలపై ఫ్లాష్ మాబ్ సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**

(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) 23.నవంబర్



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శనివారం రోజు శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన విద్యార్థుల చేత ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలు రోడ్ ప్రమాదాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ అవగాహన కల్పించడం జరిగింది ఫ్లాష్ మాబ్ కార్యక్రమంలో ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్ షీట్ బెల్ట్ ధరించాలని అతి వేగం ర్యాస్ డ్రైవింగ్ మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ రోడ్ భద్రత నియమాలు పాటించాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ వెంట ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## చల్లాపూర్ వార్డులో యాసంగి పంటలపై అవగాహన సదస్సు కల్పించిన దుబ్బాక వ్యవసాయ శాఖ



**తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో**
దుబ్బాక మండలం చెల్లాపూర్ రైతు వేదికలో రైతులకు యాసంగి పంటలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి T రాధిక గారు పాల్గొని రైతులకు కింది సూచనలు చేయడం జరిగింది1. వరి పంట కోసిన తర్వాత వరి కొయ్యలను పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా పంటలో భూసారం పెంపొందించుకోవచ్చు . ఎకరాకు 50-100 కిలోల SSP ఎరువు లేదా propel / mpowerను చల్లుకొన్నచో వారం రోజులలో కుళ్ళి పోవును. వరి పంటలో చౌడు సమస్య అధికం అవుతున్నందున జనుము, జీలుగ లేదాపెసరలాంటి పంటలు వేసుకోవాలి. జిప్సం ఒక ఎకరాకు 100 కిలోలువేసుకోవాలి. సల్ఫర్ ఎరువులనుతగ్గించుకోవాలి. 2. రైతు సోదరులు నారు పోసేముందు నారు మడిలో మొగి పురుగు నివారణకు 800 గ్రాముల కార్బో ఫ్యూరాన్ గుళికలు చల్లుకోవాలి3. యాసంగి కాలానికి రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు Arsk, pacs, dcms కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగింది4. రైతు సోదరులు మార్కెట్ కు అనుగుణంగా పామాయిల్ పంటను ప్రత్యామ్నాయ పంటగా ఎంచుకొని అధిక మొత్తంలో సాగుచేసి అధిక లాభాలు పొందాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ADA మల్లయ్య, AO ప్రవీణ్, Aeo కవిత, కౌన్సిలర్లు మట్ట మల్లారెడ్డి, దేవాలక్ష్మి సంజీవరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

### ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు సమీర్



**చేవెళ్ల, నవంబర్ 23(తేజ న్యూస్)** చేవెళ్ల మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మ ండల అధ్యక్షుడు సమీర్ ఆధ్వ ర్యంలో బిజె ఆర్ పారా మెడికల్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో విద్యారంగ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఎస్ఎఫ్ఐ ని విద్యార్థులకు ఆదరించి అభిమానించి స్వాగతం పలికారు. అనంతరం బిజెఆర్ పారామెడికల్ ఒకేషనల్ కాలేజ్ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్షుడుగా జస్వంత్ కార్యదర్శి చరణ్, ఉపాధ్యక్షుడు లావణ్య గారు, ప్రధాన కార్యదర్శి ఇంద్ర, కమిటీ సభ్యులు, సాయికుమార్, అభిలాష్, దీపిక ,సంధ్య ,ప్రవళిక ,మౌనిక ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ శంకుస్థాపన





**వికారాబాద్ జిల్లా నవంబర్ 23 తెలంగాణ తేజ న్యూస్**
వికారాబాద్ రూరల్ మండలం అనంతగిరి అటవీ ప్రాంతంలో అనంతగిరి అర్బన్ ఫారెస్ట్ పార్క్ కు ఈరోజు శంకుస్థాపన, భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ముందుగా రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన స్పీకర్ ప్రసాద్ కుమార్,జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (చార్మినార్ సర్కిల్) ప్రియాంక వర్గీస్, జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అటవీశాఖ అధికారులు ,సిబ్బంది,స్థానికప్రజాప్రతినిధులు, నాయకు లుఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసంద ర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ. అనంతగిరి అటవీప్రాంతాన్ని అన్ని విధాలుగా పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.ఈ అనంతగిరి భగవంతునిప్రసాదం.అందమైన ప్రదేశం అనంతగిరిని రూ. 300 కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి రెండు విదేశీ కంపెనీలు ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నేను చూశాం, త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం అనంతగిరి పర్యావరణానికి హాని కలగకుండా అన్ని వసతులతో ఈకో టూరిజంగా అభివృద్ధి చేస్తాం. అనంతగిరిలో అన్ని వసతులతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో ఈ ప్రాంతంలోని వారికి ఉపాధి కలుగుతుంది.గత ప్రభుత్వం అనంతగిరి గుట్టపై మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలనుకున్నది. కానీ ఇక్కడ పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయనే ఉద్యేశంతో మెడికల్ కాలేజీని వికారాబాద్ పట్టణం సమీపంలో మెటల్ గండిలో నిర్మిస్తున్నాం.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కష్టపడుతున్నారు.కానీ గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన అప్పులు ఇప్పుడు అభివృద్ధికి అడ్డంపడు తున్నాయి.రైతు రుణమాఫీపై ప్రతిపక్షాలు లొల్లి చేస్తున్నాయి.అర్హులైన రైతులకు అందరికీ రుణమాఫీ అందుతుంది, రైతులకు నా విజ్ఞప్తి ప్రతిపక్షాల మాయలో పడొద్దు.2004 దేశంలో యూపీఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డెబ్బై వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కోసం బడ్జెట్ లో 31,000 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇప్పటికే 18,000 కోట్లను రైతు రుణమాఫీ అమలుకు ఖర్చు చేసింది. ఇంకా ఎంత అవసరమైనా ఖర్చు చేయడానికి సిద్దంగా ఉన్నది.

## 26న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్



**సింగరేణి తెలంగాణ తేజ**
సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కారేపల్లి మండలం పేరుపెల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమం వై. ప్రకాష్ మాట్లాడుతూ బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాది మంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమార్పణలు చెప్పి రైతులకు, కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకు న్నాడని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రైతు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ దేశంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ పరిశ్రమలను భూములను బహుళ జాతి కంపెనీలకు బడ పారిశ్రామిక ేవేత్తలకు తాకట్టు పెట్టినాడని దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షో భానికి గురి అయ్యి బజారున పడి పరిస్థితికి వచ్చిందని సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎం ఎస్ మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య ,బైరుమల లక్ష్మయ్య, వై జానకి, సుగుణ, కోటక్క ,మంగమ్మ, నాగేశ్వరరావు, కోటయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ రషీద్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి



**వికారాబాద్ జిల్లా నవంబర్ 23 తెలంగాణ తేజ న్యూస్**

అనారోగ్యంతో నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న శివరాం నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ అబ్దుల్ రషీద్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి సి ఎంఆర్ఎఫ్ క్రింద 1,75,000/- ల రూపాయల విలువగల ఎల్ఓసిని అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు . గడ్డం ప్రసాద్ కుమార్, శివరాం నగర్ కాలనీ జలీల్, రహీం, తదిరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది

### పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి




**పెద్ద శంకరంపేట్, నవంబర్ 23, తెలంగాణ తేజ న్యూస్**

సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,పెద్ద శంకరంపేట్.. శాస్త్రీయ విజ్ఞానం దేశాభివృద్ధికి పునాదని పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శంకరంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్ఐ శంకర్, సి ఐ రేణుక రెడ్డి ,పెద్ద శంకరంపేట కాలేజీ ప్రిన్సిపాల్ శోభారాణి,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విటల్, పోలీస్ సిబ్బంది జ్యోతి, రమేష్, రవి, స్పెషల్ ఆఫీసర్ విజయ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వం

### 26న సంయుక్త కిసాన్ మోర్చ నిరసనలు - అఖిల పక్షం



**సింగరేణి తెలంగాణ తేజ**

ప్రజా హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. శనివారం కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష ప్రజాసంఘాల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లాకార్యదర్శి వై.ప్రకాశ్, గుగులోత్ తేజానాయక్ లు మాట్లాడుతూ ప్రజలకు అందిచాల్సిన ఆహారం, ఆరోగ్యం, విద్యా ఉపాధి, ఉద్యోగ వంటి వాటిని విస్మరిస్తూ తన కారోరేట్ మిత్రులకు తాయిలాలతో సంతృప్తి పరుస్తుందన్నారు. పంటలు గిట్టుబాటు ధర అప్పులలో కూరక పోయిన రైతును రుణవిముక్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తే పట్టించుకోని మోడీ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రులకు రూ.లక్షలకోట్లు రుణాలను మాఫీ చేసిందన్నారు. కనీస మద్దతు ధరను ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కల్పించి నిర్ణయించాలని ప్రభుత్వం నియమించిన కమిటీలు పేర్కొన్న దానిని అనుసరించకుండా ధరను నిర్ణయించటంతో రైతులు నష్టపోతు న్నారన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్కోడ్లు మార్పుచేసి కార్మికులతో వెట్టిచాకిరిని చట్ట బద్దం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ ప్రయివే టీకరణతో ప్రజలపై మరింత భారాలు పడబోతు న్నాయని దీనిని అన్ని వర్గాల ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రాక, రుణాల మాఫీ కాక రైతులు పెట్టుబడులకు అధిక వడ్డీలకు అప్పుచేస్తున్నారన్నారు. వానాకాలం, యాసంగి రైతు భరోసాలను వెంటనే విడుదల చేయాలన్నారు. భూ సేకరణలో పాలకులు అవలంబి స్తున్న నియంతృత్వ, దమనకాండను సహించేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జిల్లా కేంద్ర ం లో నిర్వహించే అందోళనసుజయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, వ్యకాస నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు వై.జానకీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి తాగుతూ అమ్మడానికి వచ్చిన వ్యక్తి అరెస్ట్

### ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్



**(రాజన్న సిరిసిల్ల తెలంగాణ తేజ) నవంబర్ 23**

ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామ శివారులో గంజాయి త్రాగుతూ అమ్ముచున్న వ్యక్తి ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు నిందితుని వివరాలు వెల్లడించిన రూరల్ సి ఐ మొగిలి 110 గ్రాముల గంజాయి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం పేరు మహమ్మద్ అల్ఫహాద్ తండ్రి మహమ్మద్ ఖాసీం వయస్సు 24 సంవత్సరాలు గ్రామం గుండారం బెజ్జంకి మండలం ప్రస్తుతం నివాసం బెజ్జంకిఈ సందర్భంగా సిఐ మొగిలి మాట్లాడుతూ బెజ్జంకి మండలం గుండారం గ్రామానికి చెందిన మహమ్మద్ అల్ఫహాద్ అనే వ్యక్తి చికెన్ సెంటర్ లో పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో గంజాయి కొనుకోని గంజాయి తాగుతూ జల్సాలు చేసేవాడు అట్టి డబ్బులు సరిపడక గంజాయి త్రాగేవారికి అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అనే ఆలోచనతో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి గంజాయి కి అలవాటు పడిన వారికి అమ్మడానికి రాగ నమ్మదగిన సమాచారం మేరకు ఇల్లంతకుంట ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ముష్కానిపేట గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని అతని వద్ద 110గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారుగంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందని ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం డయల్100 లేదా టాస్కోర్స్ సిఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించగలరని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదన్నారు